
# అన్యోన్యత



ప్రియని గాఢంగా ప్రేమించాడు చంద్రం.

ఆమె కూడా అతణ్ణి అంత గాఢంగానే ప్రేమించింది.

ఇద్దరూ ఒకటవుదామనుకొన్నారు.

అందుకు వాళ్ల పెద్దల్ని కూడా ఒప్పించారు.

కానీ - ఆ తర్వాతే వచ్చిపడింది అసలు సమస్య!

అతనింకా జీవితంలో స్థిరపడలేదు.

తండ్రి ఫొటోగ్రాఫర్. ఏ ఉద్యోగం దొరక్క తండ్రికి అసిస్టెంట్‌గా ఉంటున్నాడు.

తండ్రి ఇచ్చే పాకెట్ మనీ తప్పిస్తే అతనికి స్థిరాదాయం అంటూ లేదు.

చంద్రం తన పెళ్లి విషయం ప్రస్తావించినపుడు -

"ఏదైనా ఉద్యోగంలో స్థిరపడ్డాక పెళ్లిచేసు



# అమృతపాణి

కొంటే బాగుంటుంది" అన్నాడాయన.

కానీ చంద్రం మంకుపట్టు పట్టడంతో ఒప్పుకోక తప్పలేదాయనకి.

ఇక ప్రియ విషయానికొస్తే -

ఆమె తల్లి - పేరు చంద్రముఖి - స్కూల్ టీచర్‌గా పనిచేస్తోంది.

భర్త పోవడంతో - ప్రియకి తనే తల్లీ తండ్రీ అయి అల్లారుముద్దుగా పెంచింది. టీచర్ ట్రైనింగ్ కోర్స్‌లో చేర్పించింది.

ప్రియ తన పెళ్లి ప్రస్తావన తెచ్చినప్పుడు -

"నువ్వు చిన్నదానివేం కాదు. వివాహం విషయంలో నీ అభిప్రాయాలు నీకుండడంలో తప్పులేదు" అందామె.

"అయితే ఒప్పుకొన్నట్టేనా?" అంది ప్రియ.

"ఒప్పుకొన్నట్టే కానీ - మీ ఇద్దరూ లైఫ్‌లో ఇంకా సెటిలవ లేదు. పెళ్లయ్యాక ఎలా బతుకుదామనుకొంటున్నారు?"అంటూ ఎదురు ప్రశ్న వేసింది.

"ఎలాగో అలాగ బతుకుతాం గానీ - నీకిష్టమా కాదా చెప్పు" అంది ప్రియ కళ్లనీళ్లు పెట్టుకొంటూ.

కూతురు కన్నీరు పెట్టుకొంటే చూడలేకపోయింది తల్లి.

"సరే - నీ ఇష్టప్రకారమే కానియ్-" అంది.

పెద్దల్నొయితే ఒప్పించ

గలిగారుగానీ -

పెళ్లయ్యాక - ఇద్దరూ ఎక్కడుండాలనే సమస్య వచ్చిపడింది!

"మీ ఇంట్లో ఉండడం నాకెంత మాత్రం ఇష్టం లేదు" అందామె.

"ఎందుకిష్టం లేదు?" అడిగాడు.

"అదంతే-" అందామె మొండిగా.

"పోనీ - నేనే మీ ఇంట్లో ఉంటాను" - అన్నాడతను ఆమెని వొదులుకోలేక.

కానీ - అందుకు ఆమె తల్లి ఒప్పుకోలేదు!

భర్తపోయాడన్నమాటేగానీ - ఆమెకు నలభై ఏళ్లన్నా నిండలేదు. తనకి వయసు మళ్లిపోలేదని, తన ముందింకా బోలెడు జీవితం ఉందనీ అనుకొంటోందామె. తనక్కావల్సినట్టుగా తను జీవించే స్వేచ్ఛ ఉండాలని కూడా కోరుకుంటోంది.

అందుకే - అల్లుణ్ణి ఇంట్లో పెట్టుకొని లేనిపోని ఇబ్బందుల్ని కొనితెచ్చుకోవడం ఆమెకిష్టం లేదు. ఆ విషయాన్నే ఆమె చాలా స్పష్టంగా తన కూతురికి చెప్పింది.

తల్లి చెప్పిందాన్ని చంద్రానికి చెప్పి, "ముందు ఉద్యోగం సంపాదించు. ఆ తర్వాత పెళ్లి చేసుకొని కలిసి జీవిద్దాం" అంది.

"ఉద్యోగం రాకపోతే పెళ్లి చేసుకోవడం కుదరదంటావ్?"

"అనే కదా చెబుతున్నది".

"పోనీ మా ఇంట్లో ఉండడానికొప్పుకొంటే నీకేం పోయింది?"

"కుదర్దని చెబుతున్నానుగా-"

ఇద్దరి మధ్యా వాదప్రతివాదనలు జరిగాయి.

ఇద్దరూ ఆరోపణలూ ప్రత్యారోపణలూ చేసుకొన్నారు.

ఇద్దరి మధ్యా అలకలూ కోపాలూ చోటు చేసుకొన్నాయి.

రెండేళ్లు గడుస్తున్నా సమస్య సమస్యలాగే ఉండిపోయింది!

ఒకసారి ఆమెనెలాగయినా ఒప్పించాలని ప్రయత్నం చేశాడు.

ఆమెకేసి దీనంగా చూస్తూ "ప్రియా - నే చెప్పేది జాగ్రత్తగా విను. నీకు మా ఇంట్లో ఉండడం ఎంతమాత్రం ఇష్టం లేదు. ఓ.కే - కానీ నేను నిన్ను జీవితాంతం మా ఇంట్లో ఉండమని అడగటం లేదు. కొద్ది నెలలు మా ఇంట్లో ఉండడానికి ఒప్పుకొన్నావంటే చాలు. నేనేదో విధంగా అవస్థపడి ఉద్యోగం సంపాదించుకొంటాను. నామాట విని మన పెళ్ళికి ఒప్పుకో - పెళ్లి చేసుకొన్నాక నా దశ తిరిగినా తిరగొచ్చు".

"ఇలాంటి పోచికోలు కబుర్లు చెబుతూనే రెండేళ్లు గడిపేశావ్! నీలాంటి పనికిమాలిన వాణ్ణి చేసుకొంటే అవస్థపడడం తప్పిస్తే మరేం జరగదు. నీతో నేనింక ఎలాంటి సంబంధం పెట్టుకోదలచుకోలేదు. గుడ్‌బై!" అంటూ అతని చేతిలోంచి తన చెయ్యి విడిపించుకొని - గబగబా నడుచుకొంటూ వెళ్లిపోయింది.

హతాశుడై అలాగే నిలుచుండిపోయాడతను.

ఆ రోజు సాయంత్రమే - ఆమెను కలుసుకొందామని ఆమె ఇంటికెళ్లాడు.

కానీ ఆమె ఇంట్లో లేదు.

ఆమెకి ఫోన్ చేద్దామని అనేకసార్లు ప్రయత్నించాడు. కానీ రెస్పాన్స్ లేదు! ఆమెను తాను ప్రాణం కన్నా మిన్నగా ప్రేమిస్తున్నానని, ఆమె

లేనిదే తను బ్రతకలేననీ తెలియచేస్తూ ఉత్తరం వ్రాసి ఎక్స్‌ప్రెస్ పోస్ట్‌లో పంపించాడు. మూడు రోజులు గడిచినా జవాబు లేదు.

ప్రియ చంద్రాన్ని ఏమాత్రం పట్టించుకోనట్టుగా ప్రవర్తించింది! తనెన్నడూ అతణ్ణి కలుసుకొందామని అనుకోనైనా అనుకోలేదు సరికదా – అతను తనని కలుసుకొందామని వచ్చినప్పుడల్లా ఇంట్లో ఉండి కూడా లేదని చెప్పించింది.

ప్రియ తనకి దూరం అయినందుకు అతను పరితపించని క్షణం లేదు.

రాత్రనక పగలనక ఆమెని గురించి ఆలోచిస్తూ నిద్రాహారాలకు దూరమయ్యాడు.

నిద్రపట్టినట్టే పట్టి – గబుక్కున మెలకువ రావడంతో – ఆమెను గురించిన ఆలోచనలతో రాత్రంతా గడిపేస్తాడు. అన్నం తిందామని కూర్చుంటాడు. మొదటి ముద్దే గొంతుక్కి అడ్డుపడుతుంది. ప్రియని గురించిన ఆలోచనలు విడవక పోవడం వల్ల!

ఆమెనుంచి కలిగిన ఎడబాటు అతణ్ణి మానసికంగానేగాక శారీరకంగా కూడా కృంగదీసింది.

ఊపిరి పీల్చినప్పుడల్లా ఛాతీలో నెప్పొచ్చినట్టనిపిస్తుంది. కండరాలు పట్టేసినట్టుండడంతో – ఏ పనీచేయలేని అశక్తత అతణ్ణి పీడిస్తూ ఉంటుంది.

చూస్తూండగానే – మనిషి బాగా డీలా పడిపోయాడు.

ఒకరోజు ప్రొద్దుట –

తలనొప్పిగా ఉన్నట్టుండడంతో – దగ్గరగా ఉన్న కాఫీ హోటలుకెళ్లాడు – మాత్రేసుకొని కాఫీ తాగుదామని.

హోటలు ఖాళీగా ఉంది.

కిటికీ వారగా ఉన్న టేబుల్ దగ్గిర కూర్చుని – స్ట్రాంగ్ కాఫీకి ఆర్డరిచ్చాడు.

కాఫీవచ్చేక – మాత్రేసుకొని కాఫీ తాగాడు.

తలనొప్పి కొద్దిగా తగ్గినట్టనిపించింది.

తలెత్తి చూశాడు.

తనకెదురుగా కొద్దిదూరంలో ఉన్న టేబుల్ దగ్గర కూర్చునుంది ఒకామె! అటువైపుకి తిరిగి కూర్చుంది.

లైట్ బ్లూ కలర్ షిఫాన్ శారీ కట్టుకొంది, లోనెక్ బ్లౌజ్ వేసుకొంది. పచ్చనిమేని ఛాయ. గుండ్రని భుజాలు. వొంపులు తిరిగిన నడుము. నల్లటి ఒత్తయిన జుట్టు. తల్లోంచి తొంగి చూస్తున్న తెల్ల గులాబీ అందంగా కిందకి వేలాడుతున్న వాలు జడ ఆకర్షణని మరింత పెంచుతోంది.

ఆమె తన ప్రియకాదు గదా?

ప్రియ కూడా ఇలానే డ్రెస్ చేసుకొంటుంది. ప్రియ జుట్టు ఇలానే నల్లగా ఒత్తుగా ఉంటుంది. ప్రియ జడ కూడా ఇలానే అందంగా పొడుగ్గా ఉంటుంది. ప్రియ మేనిఛాయ అచ్చం ఇలానే ఉంటుంది. సందేహం లేదు. ఆమె తన ప్రియే అనుకొన్నాడు.

ఉన్నట్టుండి –

అతని మనసు ఆనందోత్సాహాలతో ఉరకలు వేయడం మొదలుపెట్టింది.

ఒక కొత్త శక్తి అతని శరీరంలోకి ప్రవేశించినట్టనిపించింది! ఊపిరి ఏ ఇబ్బందీలేకుండా సుళువుగా హాయిగా పీల్చుకోగలుగుతున్నాడు! చుట్టూతా ఉన్న ప్రపంచం ఒక్కసారిగా ఆహ్లాదకరంగా మారిపోయింది!

'ప్రియా' – అంటూ ప్రేమగా పిలుస్తూ ఆమె

దగ్గరికి వెళ్లాడు.

ఆమె అతనికేసి తిరిగింది.

ఆమె ప్రియ కాదు.

ప్రియ తల్లి చంద్రముఖి!

తల్లికీ పిల్లకీ ఎంత దగ్గర పోలికలు!

అదే అందమయిన ముఖం, అవే సోగకళ్లు, అదే కోటేరేసిన ముక్కు, అవే ఎఱ్ఱటి పెదాలు, అదే చక్కటి శరీరసౌష్టవం.

"నేను ప్రియని కాదు - ఆమె తల్లిని" అందామె తేనెలొలుకుతున్న స్వరంతో.

ప్రియ కూడా ఇలానే తియ్యని గొంతుతో మాట్లాడుతుంది.

ఆమెలో ప్రియని చూస్తున్నాడతను.

ప్రియ తనకెదురుగా కూర్చున్నట్టే ఫీలవుతున్నాడు.

ఆమెకేసి చూస్తూంటే ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలుగుతోంది.

ఇలాంటి విషయాల్లో ఆడవాళ్ళు సహజంగానే చాలా హెచ్చరికగా ఉంటారు.

కాఫీ సిప్ చేస్తూనే గమనించింది - అతను తనకేసి పరవశించిపోతూ చూస్తూండడాన్ని.

అతనికేసి చూస్తూ అందంగా నవ్వుతూ అంది "నువ్వు చంద్రానివి కదూ?" అని.

"అవునవును" అన్నాడు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బైపోతూ.

"కూర్చో - నీతో మాట్లాడాలి" అని సర్వర్ కేసి చూస్తూ

"ఇంకో కాఫీ పట్రా-" అంది.

"వొద్దొద్దు. ఇప్పుడే తాగాను" అంటూ ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

"ఇప్పుడేం చేస్తున్నావ్?" అంది కాఫీ సిప్ చేస్తూనే.

"ఏం చేయడం లేదు" అన్నాడు తడబడుతూ.

"బాగా చిక్కినట్టుకనిపిస్తున్నావ్" అంది కాఫీ తాగటం పూర్తి చేసి.

అతనేం సమాధానం చెప్పలేదు.


అందమైన ఆమె చేతుల్ని, సున్నితమైన ఆమె చేతివేళ్లనీ చూస్తూ కూర్చున్నాడు!

ఆమె అతనికేసి చూస్తూ అంది. "చూడు చంద్రం! నువ్వు ప్రియని మరిచిపోవడం మంచిది. ఆమెకి తనకంటూ ఒకిల్లు కావాలి. అది నువ్వెలాగూ ఏర్పరచలేవ్. పోనీ మీ ఇంటికొచ్చి ఉండడానికొప్పుకుంటుందా అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోదు. అలా అన్చెప్పి మిమ్మల్నిద్దర్నీ నా ఇంట్లో పెట్టుకోడానికి నాకిష్టం లేదు. అందుకని - నువ్వామెని మరిచిపోవడమే మంచిది. నేనిలా చెబుతున్నందుకు నీకు కష్టంగానే ఉంటుందనుకో-"

"నాకేం కష్టంగా లేదు. నేనెప్పుడో మరిచిపోయానామెని" అన్నాడతను. ఆ తర్వాత - కొంచెం ముందుకు వొంగి - ఆమెకేసి అదో రకంగా చూస్తూ అన్నాడు "మీరొప్పుకొంటానంటే - ఇవాళ రాత్రి డిన్నర్‌కి ఏదైనా హోటల్లో కలుసుకొందాం".

ఆశ్చర్యపోతూ అతనికేసి చూస్తూ అంది "రావడానికి నాకేం అభ్యంతరం లేదుగానీ - ప్రియ గురించి మాట్లాడ్డం కోసమే అయితే రాను".

"అబ్బబ్బే - అదేంకాదు. మీతో గడపడం కోసమే పిలుస్తున్నాను" అన్నాడతను ఆమెకేసి ఆరాధనగా చూస్తూ.




మళ్లీ ఆశ్చర్యపోతూ అంది "సరే – వస్తాను. ఈ వేళ రాత్రి తొమ్మిది గంటలకి ఐలాపురం హోటల్లో కలుసుకొందాం. ఓ.కే.? –"

"ఓ.కే – ఓ.కే –" అన్నాడతను ఆనందపడి పోతూ.

❖ ❖ ❖

రాత్రి తొమ్మిది గంటలకల్లా టంచన్‌గా వచ్చిందామె.

అప్పటికే ఆమెకోసం వెయిట్ చేస్తున్నాడతను.

చాలా స్మార్ట్‌గా తయారయ్యాడు.

జీన్స్ ఫాంటూ టీషర్టూ వేసుకొన్నాడు. పాలిష్ చేసిన బ్లేక్ షూస్ వేసుకొన్నాడు. సెలూన్‌కి వెళ్లి చక్కగా మేకప్ చేయించుకొన్నాడు. చక్కటి పర్సనాల్టీ ఉన్న మనిషేమో చాలా హేండ్సమ్‌గా కనిపిస్తున్నాడు.

ఆమె కూడా చాలా అందంగా తయారయింది.

రోజ్‌కలర్ జార్జెట్ ప్రింటెడ్ శారీ కట్టుకొంది అతి అందంగా. మేచింగ్ బ్లౌజ్ వేసుకొంది. హైహీల్డ్ ఫేషనబుల్ షూస్ వేసుకొంది. ముఖానికి వేసుకొన్న మేకప్ అతిగా కాకుండా ఆమె అందాన్ని ఇనుమడింపచేసేదిగా ఉంది.

ఆమెని చూసిన వాళ్ళెవరయినా ఆమెకి నలభైఏళ్లు పైబడ్డాయంటే నమ్మరు.

వచ్చేపోయే వాళ్లతో హోటలంతా హడావిడిగా ఉంది.

ఆమెని సాదరంగా ఆహ్వానించి లోపలికి తీసుకెళ్లాడు. చక్కగా అలంకరించబడిన డైనింగ్ రూమ్. మంద్రస్థాయిలో వినిపిస్తున్న సంగీతం.

మూల సీటు చూసుకొని కూర్చున్నారు.

అతని పక్కగా కూర్చోటానికి ఆమె ఏమాత్రం సంకోచించలేదు సరికదా ఎంతో ఆనందపడుతున్నట్టు కనిపించింది.

స్పెషల్ మీల్స్ ఆర్డర్ చేశాడు.

ఏం మాట్లాడాలో ఎలా మాట్లాడాలో సమస్యగా ఉంది ఇద్దరికీ.

అతనామెకేసే ఆరాధనగా చూస్తున్నాడు.

ఆఖరికామె అడిగింది: ఏమిటీ? అంతలా చూస్తున్నావ్ నాకేసి?" అని.

'నేన్నీకేసి ఎందుకుచూస్తున్నానంటే "నీలో – నేను ప్రియని చూస్తున్నాను" అనుకొన్నాడు మనస్సులో.

పైకి మాత్రం "నేనెందుకు చూస్తున్నానంటే – నాకు మీరంటే చెప్పలేనంత ఇష్టం?" అన్నాడు ఆమెకేసి ఇంకా అదే ఆరాధనా భావంతో చూస్తూ.

అతని మాటలకామె మురిసిపోయింది!

అతనికేసి గోముగా చూస్తూ "నువ్వు నా కంటే చిన్న వాడివయిపోయావు గానీ – నేను నిన్ను పెళ్లి చేసుకొనేదాన్ని! నువ్వెంత గ్లేమరస్‌గా కనబడుతున్నావో తెలుసా? అంది.

ఆమె ఉద్దేశ్యం అతనికర్థమయింది.

"వయసులో తేడా ఉంటే వచ్చిన నష్టం ఏమిటి? ఇద్దరి మధ్యా ప్రేమ ఉండాలి కానీ" – అన్నాడు ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొంటూ.

అందుకేమాత్రం ఆమె అభ్యంతరం చెప్పలేదు సరికదా –అతనికింకా దగ్గరగా జరిగింది.

తన చేతిలో ఉన్న ఆమె చేతికేసిచూస్తూ అనుకొన్నాడు – ప్రియ చెయ్యి అచ్చం ఇలానే ఉంటుంది కదా అని.

పైకి పొంగుకొస్తున్న ఉద్రేకాన్నణచుకొంటూ ఆమె అడిగింది.

"నాలో నీకు బాగా నచ్చిందేమిటి?!" అని.

అతను ఆమెలో తనకినచ్చిన వాటినన్నీ ఒక్కొక్కటీ చెబుతున్నాడు. కానీ – అవన్నీ అతనికి ప్రియలో నచ్చిన విషయాలే.

ఆ విషయం తెలియక, అతను చెప్పింది వింటూ ఆమె పొంగిపోతోంది.

ఈలోగా సర్వర్ మీల్స్ తీసుకొచ్చి టేబుల్ మీద నీట్‌గా ఎరేంజ్ చేశాడు.

ప్లేట్లలో పదార్థాలు నోరూరించేవిగా ఉన్నాయి.

ఆమె చెయ్యి వొదిలిపెట్టి, "భోంచేద్దామా?" అన్నాడు.

"చేద్దాం" అందామె అతనికేసి కోరికతో నిండిన కళ్లతో చూస్తూ.

ఇద్దరూ భోంచేయడం మొదలుపెట్టేరు.

ఆకలిమీదున్నాడేమో – గబగబా తింటున్నాడు.

ప్రియ అతణ్ణి వొదిలిపెట్టి వెళ్లిన దగ్గర్నుంచీ – ఆకలితో తినడం ఇదే మొదటిసారి అతనికి.

ఆబగా తింటున్నాడు.

"అంత బావుందా భోజనం?! మరీ స్పీదుగా లాగించేస్తున్నావ్! పక్కన నేనున్నానన్న విషయం కూడా మరిచిపోయి!" అందామె.

"మిమ్మల్ని మరిచిపోవటమా?! మీ మూలంగానే కదా – నేనింత హేపీగా భోంచేస్తున్నది!" అన్నాడు ఆమెకేసి కృతజ్ఞతగా చూస్తూ.

ఆమె తినకపోవటం గమనించి "ఏమిటి?! మీరు తింటంలేదు?!" అనడిగాడు.

"ఇదిగో – తింటున్నాను" అందామె తడ

ఏడుతూ.

ఆమె ధ్యాసంతా అతని మీదే ఉంది!

ఆమెలో ప్రియని చూస్తూ హుషారుగా తింటున్నాడతను.

మధ్య మధ్యలో జోకులేస్తూ ఆమెని నవ్విస్తున్నాడు.

ఆమె నిండుగా నవ్వినప్పుడల్లా "నవ్వినప్పుడు మీరు మరీ అందంగా ఉంటారు!" అంటున్నాడు 'నవ్వినప్పుడు ప్రియ ఎంతందంగా ఉంటుందీ!' అని మనసులో అనుకుంటూ.

"ఆహా! –" అంటూ అతని కాంప్లిమెంట్‌కి ఆమె ఉబ్బితబ్బిబ్బైపోతోంది!

కానీ – ఇక్కడే అతను బయటపడిపోయాడు.

ఆమెను ఇంకా హేపీగా ఉంచాలనే ఉద్దేశంతో "నిజంగా చెబుతున్నాను. మీరు నవ్వినప్పుడు చాలా చాలా అందంగా ఉంటారు! మీరు నిండుగా నవ్వినప్పుడు మీ ఎడం బుగ్గ మీద సొట్టపడుతుంది. దానికేసి ఎంతసేపు చూసినా తనివి తీరదు!" అన్నాడు.

ప్రియ నవ్వినప్పుడు ఆమె ఎడం బుగ్గ మీద సొట్టపడుతుంది. ఆమెలో ప్రియని చూస్తూ ఆమె బుగ్గ మీద కూడా సొట్టపడినట్టుగా ఊహించుకొంటూ అలా అనేశాడు.

డిమ్‌లైట్లో ఆమెని సరిగ్గా గమనించకపోవడం వల్ల అలా అన్నాడని చెప్పుకోటానిక్కూడా వీల్లేదు – నియోన్‌లైట్లు ధగధగా వెలుగుతున్నాయి. అలా అంటూనే ఆమె ఎడం బుగ్గకేసి చూశాడు. బుగ్గ మీద సొట్టలేదు! ఆమె ఆ విషయం పట్టించుకోకుండా ఉంటే బాగుండునను కొన్నాడు. కానీ – ఆడవాళ్లు ఇలాంటి విషయాల్లో చాలా సెన్సిటివ్‌గా ఉంటారు. చూస్తూండగానే – ఆమె ముఖం మీద నవ్వు మాయమయింది!

"నవ్వినప్పుడు నా బుగ్గ మీద సొట్టపడుతుందా? అదేం లేదే – ఇన్నాళ్లూ నేనా విషయాన్ని గమనించనేలేదే!" అంది.

ఏం చెప్పాలో తెలియక కంగారు పడ్డాడతను.

ఆమె హేండ్‌బేగ్‌లోంచి అద్దం తీసింది! నవ్వినప్పుడు బుగ్గమీద సొట్టపడుతోందో లేదో చూసుకొంది!

అటువంటిదేమీ కనపడకపోవటంతో – గాఢంగా నిట్టూర్చి తల వాల్చుకొంది.

అద్దం తిరిగి హేండ్‌బేగ్‌లో పెట్టి అతణ్ణడి

## బ్రెయిన్ టీజర్స్

### అసలైన గూఢచారి

గూఢచారి శాఖలో రహస్య ఏజెంట్ ఉద్యోగానికి అప్లై చేసిన వారందరినీ ఇంటర్వ్యూకి పిలిచారు. వచ్చిన అందరికీ అతికించిన కవర్లు ఇచ్చి, వాటిని గది నంబరు 34కి తీసుకెళ్ళి రామారావుని కలవమని కోరారు. కానీ గది నంబరు 43కి వెళ్ళి కృష్ణారావుని కలిసిన రామ్మూర్తికి ఆ ఉద్యోగం ఇచ్చారు. రామ్మూర్తికి ఎలా తెలిసింది 43వ నంబరు గదిలోని కృష్ణారావుని కలవాలని?

రహస్య ఏజెంటుకి కావలసిన ముఖ్య లక్షణం అన్నీ తెలుసుకోవాలనే ఆసక్తి ఉండడం. రామ్మూర్తి బాత్‌రూమ్‌లోకి వెళ్ళి ఆ కవరుని తడి చేసి విప్పి లోపల ఏం రాసి ఉందోనని చదివాడు. "నువ్వు సెలెక్ట్ అయ్యావు. 43వ గదిలోని కృష్ణారావుని కలు" అని అందులో రాసి ఉంది.

గింది – "నవ్వినప్పుడు ప్రియ బుగ్గ మీద సొట్ట పడుతుంది. అవునా?"

అవునన్నాడతను.

అతనికేసి పట్టిపట్టి చూస్తూ అంది; "నాలో నువ్వు ప్రియని చూస్తున్నావు కాబట్టే నా గురించి అంతలా ఇదైపోతున్నావ్! అందరూ అంటూంటారు – ప్రియా నేనూ ఒక్కలాగే ఉంటామని. నన్ను చూస్తూంటే ప్రియని చూస్తున్నట్టుగా ఫీలయ్యావ్! అందుకే నన్ను డిన్నర్‌కి ఇన్వైట్ చేశావ్! అవునా?"

అవునన్నాడతను.

అబద్ధం ఆడడం ఇష్టంలేకపోయింది.

ఆ తర్వాత వాళ్లిద్దరి మధ్యా నిశ్శబ్ధం అలుముకొంది.

ఆమె చాలా బాధపడినట్టే కనిపించింది. మోచేతులు టేబుల్ మీద ఆన్చి – రెండు చేతుల మధ్యా మొహం పెట్టుకొని – కిందకి చూస్తూ కూర్చుంది.

ఆ తర్వాత తలపైకెత్తి అతనికేసి చూసింది.

ఆమె కళ్లనిండా కన్నీళ్లు.

మళ్లీ మరోసారి గాఢంగా నిట్టూర్చి అతణ్ణి అడిగింది – "నీకు ప్రియ అంటే చాలా ఇష్టం. అవునా?"

"అవును. నాకు ప్రియంటే ప్రాణం కన్నా ఇష్టం" అన్నాడతను.

"ఆమె లేకుండా నువ్వు బ్రతకలేవు అవునా?"

"అవును. ఆమె లేకుండా నేను బ్రతకలేను".

చెదిరిన ముంగురుల్ని సరిచేసుకొంటూ ఏదో ఆలోచిస్తోంది! ఆఖరికొక నిర్ణయానికొచ్చినట్టు కనిపించి – గబుక్కున లేచి "నువ్విక్కడే ఉండు. నేనిప్పుడే వస్తాను" అని చెప్పి వెళ్లిపోయింది.

అతనికేం అర్థం కావటం లేదు.

ఏం చెయ్యాలో తెలియక – అలాగే కూర్చుండిపోయాడు.

తను తినడం పూర్తయింది కానీ – ఆమె ఏమీ తినకుండానే వెళ్లిపోయింది.

అరగంట తర్వాత – ప్రియతో సహా వచ్చింది.

ప్రియ కళ్లల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది.

అతనికేసి చూసి తలదించుకొంది.

చంద్రముఖి అంది. "నీకో ఉద్యోగం దొరికి మీరో ఇల్లు ఏర్పరుచుకొనే వరకూ మీ ఇద్దరూ మా ఇంట్లో ఉండొచ్చని ప్రియకి చెప్పాను. నాకా వయసు పైబడుతోంది. మీ ఇద్దరూ చిలకా గోరింకల్లాగా కలిసుంటే చూడాలనుంది. ప్రియ ముందొప్పుకోలేదు. కానీ – నేనే ఒప్పించాను. ఆమెనిక్కడికి తీసుకొచ్చాను. ఇక్కణ్ణుంచి – నాలో ఆమెని చూసుకోవలసిన అవసరం లేదు. ఆమెని డైరెక్ట్‌గానే చూసుకోవచ్చు. వస్తాను మరి. గుడ్‌బై!"

కూతుర్ని అతని పక్కగా కూర్చోబెట్టి గబగబా వెళ్లిపోయింది.

పక్కనే కూర్చున్న ప్రియని చూడగానే – అతని ఒళ్లు పులకరించింది! ఆనందం పొంగి పొర్లింది!!

ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొంటూ "నిన్ను తిరిగి కలుసుకోగలిగినందుకు నాకెంత ఆనందంగా ఉందో తెలుసా?" అన్నాడు.

"తెలియకేం – నాకూ అంతే ఆనందంగా ఉంది!" అందామె.